## 161 జాతీయ రహదారిపై మరో లారీ బోల్తా

వరుస ప్రమాదాలతో వాహనదారుల్లో భయం..

రోడ్డు భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతున్న ఘటనలు



**అందోల్, జూన్ 27 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం కన్సాన్‌పల్లి గేటు సమీపంలోని 161 జాతీయ రహదారిపై మరోసారి లారీ బోల్తా పడిన ఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. భారీ లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు ఒరిగిపోవడంతో - మిగతా7లో






## చినుకు పడక మేఘాలవైపు

# అన్నదాతల ఎదురుచూపులు



- కొద్దిపాటి వర్షాలతో దుక్కులు సాగు చేయలేక అన్నదాతల తిప్పలు
- ఇప్పటికే దుక్కులు సాగు చేసి విత్తనం నాటే టైం వస్తున్న వర్ణ దేవుడు కరుణించకపోవడం
- ఓ వరండా కరుణించు అంటున్న అన్నదాత

## కల్హే ర్ --పిట్లం రహదారి దుస్థితిపై

# ప్రజల ఆందోళన..



### మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే, ఎంపీకి. ప్రజల విన్నపం.!?

**కల్హే ర్. 27. జూన్ ప్రజా జ్యోతి.** 108. అత్యవసృష్టి అత్యవసర చికిత్స అంబులెన్స్ లోనే ఎన్నో ప్రసవాలు రహదారి బాగా లేక ఎన్నో మరణాలు కారణం ఒక్కటే చెడిన రోడ్డు ప్రాణాలకు ముప్పు. పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయు లు రెవిన్యూ సిబ్బంది ముప్పై పడకల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ఉద్యోగులు ఎవరైనా సకాలంలో రావాలంటే ఎన్నో కష్టాలు తీరు భరించుకుంటూ చెడిపోయిన రోడ్డుపై .ప్రాణాలు - మిగతా5లో

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం

**-ఎస్ఐఆర్ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి**



# చినుకు పడక మేఘాలవైపు అన్నదాతల ఎదురుచూపులు

**కొద్దిపాటి వర్షాలతో దుక్కులు సాగు చేయలేక అన్నదాతల తిప్పలు**

**ఇప్పటికే దుక్కులు సాగు చేసి విత్తనం నాటే టైం వస్తున్న వర్ణ దేవుడు కరుణించకపోవడం**

**ఓ వరండా కరుణించు అంటున్న అన్నదాత**

**మనోహరాబాద్, జూన్ 27( ప్రజా జ్యోతి )** చినుకు పడక మేఘాల వైపు ఎదురుచూస్తున్న అన్నదాతలు సరైన వర్షాలు పడకపోవడంతో దుక్కులు దున్నక మేఘాల వైపు ఓ వర్ణ దేవా కరుణించు అంటూ అన్నదాతల ఎదురుచూపులు ఓ దేవా అని కరుణించి అంటూ వరుణుని అన్నదాతలువేడుకుంటున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని వర్షం వచ్చినట్లయితే విత్తనం నాటే టైం వచ్చిందని అన్నదాతలు లబోదిబోమంటున్నారు. ఓ వరుణ దేవా కరుణించు అంటూ మేఘాల వైపు ఎదురుచూపులు తప్పడం లేదంటున్నారు. వర్షాకాలం వచ్చి నెల అవుతున్న ఇప్పటివరకు సరైన వర్షాలు రాక రైతులు దిగులు చెందుతున్నారు. దీంతో రైతులు పంటలు వెయ్యాలా లేక బీడు భూములు పడావు పెట్టాలా అని ఆలోచిస్తున్నాం అంటున్నారు. పంటలు పండక పోతే దేశానికి వెన్నుముకైనా రైతన్న తో పాటు ఇతర పరిశ్రమలు ఎన్నో వ్యాపారస్తులు నష్టాలపాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూర్ఖ సిర కార్తి వెళ్ళిపోతున్న ఇప్పటివరకు సరైన వర్షాలు రాక దుక్కులు దున్నక పంట పెట్టుబడులకు డబ్బులు ఇవ్వరు ఇస్తారనే దిగులుతో అన్నదాతలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా సరైన టైమ్ కు వర్షాలు పడితే కాస్త ఆలస్యంగా పొలాలలో విత్తనాలు నాటుకునే అవకాశం ఉందని అన్నదాతలు వాపోతున్నారు. నిత్యం లేచి ఓ వర్ణ దేవా అని వేడుకోవడం తప్ప పొలాల్లోకి పోయి చేసేదేమీ లేదని తమ గోడు విలబోసుకుంటున్నారు. ఇప్పటికైనా వర్షాలు



వస్తాయా లేదా అనే అనుమానాలతో అన్నదాతలు మేఘాల వైపు ఎదురుచూస్తున్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో మంచి ఆదాయం

## లీవ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్

**కొల్చారం ( ప్రజాజ్యోతి ) జూన్ 27:** ఆయిల్ ఫామ్ సాగుతో రైతు అత్యధిక లాభాలు పొందవచ్చని లీవ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్ స్పష్టం చేశారు. శనివారం పైతరలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం రైతు అంజనెయులు, పొలంలో ప్రారంభించారు. మండలంలో వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు మరియు డ్రిప్పుకు 90% రాయితీలు ఇస్తుందని వరి కంటే ఆయిల్ పామ్ సాగు ద్వారా మంచి ఆదాయం పొందవచ్చన్నారు , ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కలపై 11,001/- రాయితితో పాటు నాలుగు సంవత్సరాలు తోట నిర్వహణ మరియు అంతర పంటల సాగు కొరకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/- చొప్పున నిర్వహణ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడుతుందన్నారు . ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై రాయితీ సదుపాయం కల్పించబ డును .ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వస్తుందన్నారు . ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల



ధర రూ. 23852/-. ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,80,000/- ఆదాయం పొందవచ్చన్నారు. కావున మండలంలోని రైతులు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన పెంచుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఇతర పంటల కంటే అధిక దిగుబడి మరియు లాభం పొందాలని కోరారు . కార్యక్రమంలో లీవ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్,ఏఇఓ అమృత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో దూరిన పాము.

**అల్లాదుర్గం జూన్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో శనివారం పాము కలకలం లేపింది. ఉదయం కార్యాలయ తలుపులు తెరవగానే పాము కనిపించడంతో ఐసిడిఎస్ సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. తీరా ఆపాము అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేసే చిన్నారిల కు పంపిణీ చేసే దుస్తుల్లోకి వెళ్లడంతో సిబ్బంది కర్ర సాయంతో పామును బయటకు పారద్రోలారు. దీంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.



## పల్స్ పోలియో ను ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

**డా !! గణేశ్వర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి**



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 27:** జిల్లాలో పల్స్ పోలియో ప్రోగ్రాం ( పోలియో) ఆదివారం ఉదయం 8 గంటలకు , మునిసిపల్ ఆఫీస్ లో కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రారంభోత్సవం చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని , సిబ్బందికి ట్రైనింగ్స్ కూడా పూర్తి చేశామని, ఈ కార్యక్రమం కోసం పిల్లల నిపుణులైన వైద్యుల సేవలను కూడా తీసుకుం టున్నామని , ప్రజలు తమ 5 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు తప్పనిసరి గా పోలియో చుక్కలు వేయించాలని నేడు వేయించని వారు 29,30 తేదీలలో తమ ఇంటి వద్దకు వచ్చే ఆరోగ్య సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయించాలని, ప్రయాణాలలో వున్నవారు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రం వద్ద పోలియో చుక్కలు వేయించాలని , ఇటుకబ ట్టీలు, వ్యవసాయపను లు , ఇతర పని ప్రదేశాల లో వున్న పిల్లలకోసం కూడా ప్రత్యేక ఎర్పాట్లు చేశామని , ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని డా.గణేశ్వర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోరారు.పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలెక్ట్రాని క్ మీడియా జర్నలిస్టులు , పత్రికా ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతున్నా మని, తప్పక రావలసింది గా కోరుతున్నామని డా.గణేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు .

## ఘనంగా పోచమ్మ దేవాలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్27** కౌడిపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శీతలమాత (పోచమ్మ) దేవాలయంలో శిఖరం ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదపండితుల దేశాయిపేట మెట్టు రాములు శర్మ రాజమౌళి శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, నవగ్రహ పూజలు, రుద్ర హోమం, అష్టబంధనం, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జొన్న రైతులతో సంతకాల సేకరణ,,






కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం

సిపిఐ(ఎం) రామాయంపేట ఏరియా కమిటీ నాయకుడు నీలం బాబు,,

**సాక్ష్యం రామాయంపేట జూన్ 27** జొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం) రామాయంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) ప్రాంగణంలో జొన్న రైతుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రామాయంపేట ఏరియా కమిటీ నాయకుడు నీలం బాబు మాట్లాడుతూ, జొన్న రైతులు పండించిన పంటను విక్రయించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే జొన్నల కొనుగోలు వేగవంతం చేసి, రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల నుంచి సేకరించిన సంతకాలతో త్వరలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం జొన్నల కొనుగోలు విషయంలో తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతులతో కలిసి ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమానికి జొన్న రైతులు పెద్ద ఎత్తున స్పందించి తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ(ఎం) ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, జొన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లను తొలగించే కుట్రలను అడ్డుకోవాలి

## మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్





కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 27 : మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఇంటి ఆవరణలో జరిగిన మండలంలోని 33 బూతులకు నియామక పత్రాలు అందిస్తూ బిఏ ఓలకు ఓటర్ సమగ్ర సర్వే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ఓట్లను తొలగించే కుట్రలను సమర్థవంతంగా అడ్డుకోవాలి, ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత అవసరమని, ఈ నేపథ్యంలో ప్రతి అరుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం వివరాల ను సరి చేయడం మరియు కొత్త ఓటర్లను చేర్చడం మనందరి బాధ్యత ఓటర్ జాబితాల ఖచ్చితత్వం కోసమే ప్రత్యేక స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ ఐ ఆర్) ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని దొంగ ఓట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సిన బాధ్యత బి ఎల్ ఓ లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని నర్సాపూర్ నియోజకవ ర్గంలో ఒక్క దొంగ ఓటు కూడా ఉండకూడదని, అలాంటి ఓట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. అనంతరం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో కొల్చారం మండలానికి మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ 14 చెక్కులు సుమారు 5 లక్షల3500 విలువ గల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సమావేశంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళు గారి శ్రీనివాస్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ దేవనగారి శేఖర్ ,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, చిన్నఘన్ పూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి ,జలాల్పూర్ సర్పంచ్ దేవి సింగ్ హంసన్పల్లి మాజీ సర్పంచ్ మన్నే శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చన్నపల్లి శ్రీరాములు,రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహస్ ,జలాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య, ఎనగండ్ల గ్రామ శాఖ అధ్యక్షులు మురళి ,నాయకులు రమేష్ , డీలర్ బాలరాజు ,మన్నే కిష్టయ్య, వెంకట్ గౌడ్, పీఏసీ ఎస్ డైరెక్టర్ రమేష్ ,రంగంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్ ,ఉపేందర్ గౌడ్ సంగాయపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆగం గౌడ్, చిన్నఘన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి మల్లేశం, దేవదాస్ ,మాందాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి ,అంజనేయులు గౌడ్ , జలాల్పూర్ ఉపసర్పంచ్ వెంకట నరసింహులు, చిన్నగన్ పూర్ ఉప సర్పంచ్ నర్సింలు, ఎన్ ఎస్ యు ఐ నవీన్ మండలంలోని 33 బూతు లెవల్ ఏజంట్లు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమిస్తే జరిమానా తప్పదు

### కూరగాయల దుకాణదారులకు మున్సిపల్ కమిషనర్ హెచ్చరిక



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణంలోని మార్కెట్ రోడ్డులో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న కూరగాయల దుకాణాలను మున్సిపల్ అధికారులు శనివారం వెనక్కి జరిపించారు. రోడ్డును ఆక్రమించి విక్రయాలు సాగించడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న ప్రజల ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ స్పందించారు. సిబ్బందితో కలిసి మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన.. దుకాణదారులతో మాట్లాడి స్వయంగా ఆక్రమణలను వెనక్కి జరిపించారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా మళ్లీ రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌ఛార్జి మురళి, వార్డు అధికారి ఉదయ్, జవాన్లు ఎల్లయ్య, అశోక్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## డయల్ యువర్

## ఎంపీ ప్రోగ్రాం లో గ్రామ సమస్యలు తెలిపిన సర్పంచ్.

**అల్లాదుర్గం జూన్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల పరిధిలోని అప్పాజీపల్లి సర్పంచ్ రవి కుమార్ 'డయల్ యువర్ వీూ' కార్యక్రమంలో ఎంపీ కార్యక్రమంలో భాగంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు తమ గ్రామ సమస్యలను వివరించారు. 2025, 26. సంవత్సరానికి గాను15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదని, తమ గ్రామానికి మురుగు కాలువలు, మహిళా సమైక్య భవనాలు, ఈజీఎస్ సీసీ రోడ్ల నిర్మాణ పనులు, మంజూరు చేయడం లేదని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ తీర్మానంతో ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్కు పంపాలని తనవంతుగా సమస్యలను పరిష్కరిస్తానని ఎంపీ భరోసా ఇచ్చారు.

## ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### నర్సాపూర్ స్టడీ సెంటర్ అధికారుల వెల్లడి

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని నర్సాపూర్ (పెద్దచింతకుంట) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, స్టడీ సెంటర్ (136) సమన్వయకర్త హేమంత్ కుమార్ చారి తెలిపారు. ఈ మేరకు ప్రవేశాల గడువును ఆగస్టు 7వ తేదీ వరకు పొడిగించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఓపెన్ ఇంటర్ ఉత్తీర్ణులైన వారు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్ మెమోలు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో పెద్దచింతకుంట స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని సూచించారు. అలాగే డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు కూడా ఆగస్టు 7 వరకే గడువు ఉందని వారు వివరించారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి

గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు

**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 25:** రేణుకా మాతా కృప వల్ల ప్రజలందరూ చల్లగా ఉండాలని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు.మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం లో సంపతాజ్య సంస్పర్శనమ్, శయ్యాధివాసం, పీఠపూజ, శయ్యాధివాస ఉద్వాసనమ్, నవరత్నాల న్యాసం, యంత్ర స్థాపనం, మహాపూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠవిధి, మహాకుంభాషేక విధి, దశదానాని, శాంతి కళ్యాణం. విగ్రహన్ని వేదమంత్రముల మధ్య రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి నేతృత్వంలో ఆలయ పురహితులు కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రముల మధ్య నిజ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి శనివారము అనూరాధ నక్షత్రయుక్త సింహ లగ్న సుమూహూర్తం ఉ।। 10:36 ని।।లకు అంసాన్పల్లి గ్రామం లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవము జరిగింది.అమ్మ వారిని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని



సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా ,సంతోష్ కుమార్, గల్వ సుకన్య ఇంద్రసేనారెడ్డి ,సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షులు రవితేజ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ముత్యం గారి సంతోష్, గంగాపురం నర్సాగౌడ్, వెంకట్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, యాదగిరి గౌడ్, రామాగౌడ్, సత్త గౌడ్, రవీందర్ గౌడ్, చంద్రం గౌడ్, శ్రీశైలం గౌడ్, రామస్వామి గౌడ్, కిష్టగౌడ్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలి

## మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా।।ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్, జూన్ 28(ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణంలోని 26వ వార్డులోని 176 బూత్ లో ఏర్పాటు చేసినా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డా।।ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు వివరాలను పరిశీలించు కుని, అవసర మైతే సవరణలు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే,ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం ఈ ా×= కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని తమ ఓటును భద్రపరచుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటు హక్కును కాపాడుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని



మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు. మీ ఓటు--మీ హక్కు, మీ భవిష్యత్తు ప్రతి ఒక్కరూ ా×= కార్యక్రమం లో పాల్గొని తమ ఓటును సురక్షితంగా ఉంచుకోండి అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్ మునిసిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, పేర్కొన్నారు.జహీరాబాద్ మండల అధ్యక్షులు హుగ్గేల్లి రాములు గారు,మొగుడంపల్లి మండల అధ్యక్షులు పవన్ రాథోడ్, కౌన్సిలర్స్ మహేష్ కుమార్, చౌహాన్ వకీల్, సర్పంచ్ రాజ్ కుమార్, మాజీ పట్టణ అద్యక్షులు కండేం. నర్సింలు గారు, కాంగ్రెస్ నాయకులు ఇనాయత్, శాంసన్, గౌస్, 26వ వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- పరిశుభ్ర గ్రామం -- ఓటరు జాబితాపై అవగాహన ర్యాలీ

- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్27** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, కౌడిపల్లి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. కౌడిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026పై అవగాహనతో పాటు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి, శానిటరీ, ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చని తెలిపారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు అలాగే ఓటరు జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే నమోదు కావాలని, తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవాలని, ప్రజలు ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పరిశుభ్రమైన గ్రామం, ఖచ్చితమైన ఓటరు జాబితా కోసం అందరూ కలిసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, గౌడ జనాక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, నందిని ట్రేడర్స్ ప్రొప్రైటర్ రాగుల భూమయ్య పటేల్, వార్డు సభ్యులు దేవేందర్, మహిళా సమైక్య లీడర్లు పూర్ణిమ, అంగన్వాడీ టీచర్లు నిర్మల, ఫరీదా, కమల, రజియా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడలో ప్రజాప్రయోజనం పార్కులు

సామాన్య ప్రజలు ప్రశ్నిస్తే గాని ప్రత్యేకంగా పట్టించుకోని అధికారులు

కోట్ల రూపాయల ప్రజాధనం వృధా

జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి. రాములు నేత

**జహీరాబాద్, జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో అనేకచోట్ల కాలనీలలోని పార్కు లలో ప్రజల అవసరం కోసం పార్కులను ఏర్పాటు చేసి ప్రజలు ఉదయం నడక చేయడానికి సౌకర్యవంతంగా ఉండేటట్లు పార్కులను కోట్ల రూపాయలు పెట్టి తీర్చి దిద్దినారు. కానీ వాటి మీద ప్రత్యేక శ్రద్ధ లేనందుకు పిచ్చి మొక్కలు ముళ్ళకంపలతో నిండిపోయి ప్రజలు వినియోగించుకోవడానికి అసౌకర్యవంతంగా తయారై ముళ్ళ పొదలు పెంటకుప్పల్లాగా తయారైనాయి ప్రస్తుతం జహీరాబాద్ పట్టణంలోని ఐడిఎస్ఎండి కాలనీలో గల పార్కు ప్రత్యేక పర్యవేక్షణ లేక పిచ్చిముక్కలు మొలసి ఒక చిన్న అడవిలాగ తయారయింది. గత నాలుగు సంవత్సరాల క్రితం లక్షల రూపాయలు పెట్టి ఈ పార్కు చుట్టూ కంచవేసి ఉదయం పూట ప్రజలు నడవడానికి సౌకర్యాలు కల్పించినారు. ఆ తర్వాత ఆ పార్కును పూర్తిగా మర్చి పోయినారు. కేవలం ఆరు నెలలు మాత్రమే ఆ పార్కు ప్రజలకు వినియోగించుకోవడానికి వచ్చినది ప్రత్యేక పర్యవేక్షణ లేక పార్కులో పందులు వీధి కుక్కలు వీధి పశు వులు చేరి కంచెను మొత్తము నాశనం చేసినాయి. ఇష్టం వచ్చిన పిచ్చి మొక్కలన్నీ పెరిగి ప్రజలకు వాడుకోడానికి రావడం లేదు. కావున పురపాలక సంఘం అధికారులు తమ పరిధి లోకి వచ్చే ప్రజా ప్రతినిధులు ఇలాంటి పార్కు లపై స్పందించి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలి ప్రజలకు




నడవడానికి పనికి వచ్చే పార్కులు అసౌకర్యంగా తయారై నందుకు చాలామంది ప్రజలు రోడ్లపై ఉదయం పూట నడవడంతో అనేక సందర్భాలలో ప్రమాదాలకు గురవుతున్నారు. అందులో ముఖ్యంగా వృద్ధులకు చిన్న పిల్లలకు మహిళ లకు గర్భిణీ స్త్రీలకు ఇలాంటి పార్కులు చాలా ఉపయోగపడతాయి కానీ అసౌకర్యంగా ఉన్నందుకు రోడ్ల పైన వెళ్లి నడవల్సిన పరిస్థితి ఉంది కావున జహీరాబాద్ పట్టణ ప్రజల పక్షాన ఇలాంటి పార్కులను అధికారులు నాయకులు గుర్తించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దిప్రజలకు అందించాలని కోరడమైనది.

## కల్వ్ర్ --పిట్లం రహదారి దుస్థితిపై ప్రజల ఆందోళన..

-మొదటిపేజీ తరువాయి



అరచేతులు పెట్టుకొని తమ విధులు నిర్వహించుకుంటున్నారు. కారణం మరమ్మత్తులకు నోచని రహదారుల వలన పిట్లం: కల్వ్ ర్ --పిట్లం ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న మార్గం కారణంగా నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల ముప్పు రోజురోజుకు పెరుగుతోందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అయిన ఎమ్మెల్యే శ్రీ సంజీవ్ రెడ్డి , పార్లమెంట్ సభ్యుడు శ్రీ సురేష్ షెట్లగార్ కి స్థానిక నాయకులు, గ్రామస్తులు పలుసార్లు వినతిపత్రాలు సమర్పించారు ముఖాముఖిగా ఎన్నోసార్లు పత్రికలలో కథనాలరూపాలలో జరుగుతున్న కష్టనష్టాలపై రోడ్డు వలన. తల దగ్గర ఒక్క 161 జాతీయ రహదారి ఉన్న కేవలం ఐదు కిలోమీటర్ల లో ఉన్న గ్రామాలకు చేరాలంటే కనీసం ఒక గంట పడుతుంది కారణం చెడిన రోడ్డు వర్షాకాలం ప్రారంభమైన తర్వాత రహదారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని, గుంతల్లో వర్షపు నీరు నిలవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని వారు వివరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా వెంటనే అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టి, రహదారిని ప్రయాణానికి అనువుగా మార్చాలని ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, “ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలస్యం చేయకుండా కలియహెర్--పిట్లం రహదారికి మరమ్మత్తులు చేపట్టాలి. వర్షాకాలంలో మరిన్ని ప్రమాదాలు జరగకముందే ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలి” అని కోరారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పేర్కొన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ 9వ వార్డులో నిర్వహిస్తున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) సర్వే కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వాస్పరి ప్రశాంతితో కలిసి సర్వే నిర్వహణను సమీక్షించి అధికారులకు, బీఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో ఓటరు జాబితాలో పేర్లు తొలగిపోవడం, వివరాల్లో తప్పులు ఉండటం వంటి సమస్యలను ఈ ప్రత్యేక సర్వే ద్వారా సరిచేసుకోవచ్చన్నారు. బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి అర్హులైన ఓటర్లను గుర్తించి, ఎలాంటి పొరపాట్లు లేని పారదర్శక ఓటరు జాబితాను రూపొందించేలా కృషి చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుపై యువత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆన్‌లైన్ లేదా బీఎల్ఓల ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ఈ సర్వే మంచి అవకాశమని తెలిపారు. సర్వే కోసం వచ్చే అధికారులకు వార్డు ప్రజలు, స్థానిక నాయకులు పూర్తిస్థాయిలో సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు సుబుర్, మైతాబ్, రుక్మిణి గోపాల్ రెడ్డి, బి. రాజు, వివేకానంద, నాయకులు వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, రమేష్ చౌహాన్, స్థానిక బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్



**జహీరాబాద్, జూన్ 27(ప్రజా జ్యోతి న్యూస్)** దిగ్వాల్ గ్రామంలో 121 బూత్ లో జరుగు తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని లిమాజీ మంత్రివర్యులు డా॥ఏ. చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బిఎల్ ఓ”ఎస్ తో కలిసి ఇంటింటికీ జరుగుతున్న ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను సమీక్షించారు. ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సరిచూసు కుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలందరూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడంలో బిఎల్ ఓ సేవలు ఎంతో కీలకమని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ గౌస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, కోహిర్ మండల అధ్యక్షులు సువర్ణ-మల్లన్న పాటిల్, గ్రామ సర్పంచ్ అహ్మద్ అలీ, సర్పంచులు సయ్యద్ లైక్, రాజ్ కుమార్, గ్రామ వార్డ్ మెంబెర్ గాబ్రియేల్, కాంగ్రెస్ నాయకులు సుధీర్, ఇక్బాల్, గౌస్, మాజిద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

-ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావాలి

-- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అదే విధంగా స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భాగస్వాములు కావాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ‘అనేంట్ డిజిటల్’ సంస్థ సౌజన్యంతో 10 ల్యాప్‌టాప్‌లు, ‘లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్’ ఆధ్వర్యంలో 200 భోజన ప్లేట్లు, నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చి నారాయణఖేడ్ వంటి మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని కోరారు. డిజిటల్ యుగంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, అనేంట్ డిజిటల్ సంస్థ ల్యాప్‌టాప్‌లు అందించడం, లయన్స్ క్లబ్ వారు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు.

**నో అడ్మిషన్’ బోర్డు ప్రభుత్వ పాఠశాల విజయానికి నిదర్శనం**

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పూర్తిస్థాయికి చేరడంతో “నో అడ్మిషన్” బోర్డు ఏర్పాటు చేయడం పాఠశాల గొప్పతనానికి, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల ఇదే విధంగా అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు పండరి రెడ్డి, లయన్స్ క్లబ్ హైదరాబాద్ సౌత్ అధ్యక్షుడు అర్జిత్ సింగ్ ముజ్రాల్, శివ చరణ్, పవన్, హెచ్ఎం మన్మధ కిషోర్, ఎంఈఓ విశ్వనాథ్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్ ఆచార్య, మల్లేశం, జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరి



రెడ్డి, అమీద్, యూసుఫ్, ముధసిర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అనేంట్ డిజిటల్ సంస్థ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జూలై 9న వర్కింగ్ జర్నలిస్టుల మహాసభ !

## జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యాదగిరి, విష్ణు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజెఐజెయు) మహాసభ వచ్చే నెల 9వ తేదీన సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా అర్హులైన వారికి ఇంటి స్థలం తో పాటు హెల్త్ కార్డును ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని ఎప్పటినుంచో కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ, జర్నలిస్టులకు న్యాయం జరగడం లేదని తెలిపారు. అంతేకాకుండా మిగిలిన వారందరికీ కూడా అక్రిడేషన్ కార్డులను జారీ చేయాల్సిందిగా తమ సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని వివరించారు. ఈ సమస్యలన్నింటిపై చర్చించడానికి జిల్లా మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. జూలై 9న ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్ తో పాటు సంఘం రాష్ట్ర నేతలు పాల్గొంటారని చెప్పారు.జిల్లా మంత్రి తో పాటు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరవుతారని వివరించారు. అందువల్ల జిల్లాలోని జర్నలిస్టులంతా ఈ మహాసభకు తరలి కావాల్సిందిగా కోరారు. జర్నలిస్టుల ఐక్యతను చాటి చెప్పేందుకు సువర్ణ అవకాశమని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా శాఖ నూతన కమిటీ ఎన్నిక కూడా ఆ రోజు నిర్వహిస్తామని తెలిపారు. అందువల్ల ప్రతి జర్నలిస్టు మహాసభకు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి





**- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 27:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలను పరిశీలించిన అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. గత విద్యా ఫలితాలను సమీక్షించిన ఆయన, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మరియు మార్కులు ఆశించిన స్థాయిలో లేకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) తక్కువగా ఉండటంపై ఆరా తీసి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించే చర్యలు చేపట్టాలని కోరారు. పాఠశాలలో మౌలిక వసతుల పరిస్థితిపై ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మరుగుదొడ్ల తదితర అత్యవసర సౌకర్యాలు అవసరమైతే వాటిని తక్షణమే ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా తమ్మలి రమేష్ కుమార్ సదాశివపేట ఏకగ్రీవ ఎన్నిక

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకుంది. ఇటీవల జరిగిన సంఘం సమావేశంలో శ్రీ తమ్మలి రమేష్ కుమార్ గారిని ఉమ్మడి మెదక్ జిల్లా తమ్మలి సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన వైస్ ప్రెసిడెంట్ తమ్మలి రమేష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల పెద్దలకు, సంఘం నాయకులకు, బంధుమిత్రులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "సంఘం అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం. తమ్మలి కులస్తుల సంక్షేమం, ఐక్యత కోసం కష్టపడడానికి నేను సిద్ధంగా ఉన్నాను. సంఘాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో నా వంతు పాత్రను పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తాను" అని ఆయన స్పష్టం చేశారు. నూతన కార్యవర్గం ఏర్పాటుతో సంఘంలో నూతనోత్సాహం నెలకొందని, రాబోయే రోజుల్లో కులస్తుల సమస్యల పరిష్కారానికి, యువత అభివృద్ధికి కృషి చేస్తామని సంఘం పెద్దలు తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం

**ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు. డాక్టర్. జెహేభ.**



**కల్హే ర్ జూన్ 27:** ప్రజా జ్యోతి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం (జూన్ 28, 2026) పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జననం నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.కల్హే ర్ మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారి డాక్టర్ జెహేబా మాట్లాడుతూ, భారతదేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, కొన్ని దేశాల్లో పోలియో ఇంకా కొనసాగుతోందని, వ్యాధి మళ్లీ వ్యాపించే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సారి పోలియో మోతాదును పిల్లలకు అందించాలని సూచించారు. తల్లిదండ్రులు అపోహలను నమ్మకుండా, తమ పిల్లలకు అన్ని రకాల టీకాలతో పాటు పోలియో చుక్కలు కూడా వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలియో నుంచి చిన్నారులను రక్షించడంలో ఈ చుక్కలు అత్యంత ప్రభావవంతమైనవని పేర్కొన్నారు. పోలియో నిర్మూలనలో దేశానికి సహకరించాలని, మరిన్ని వివరాల కోసం సమీపంలోని డాక్టర్, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం లేదా అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.యెజ.ఎం ) తెలంగాణ మిషన్ డైరెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావున ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి పిల్లవానికి పోలియో చుక్కలు ఇప్పించడం వారి యొక్క తల్లిదండ్రుల యొక్క ముఖ్య విధి బాధ్యత పెట్టి అవకాశాన్ని చదివినియోగం చేసుకోవాలని ఆరోగ్యశాఖ వారు తెలియజేయుచున్నారు.

## మొహర్రం సందర్భంగా షర్బత్ పంపిణీ



**కల్హే ర్ , జూన్ 27:** ప్రజా జ్యోతి కల్హే ర్ మండల కేంద్రం కల్హే ర్ మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, స్థానిక యువజన సంఘాల ప్రతినిధులు భక్తులకు, ప్రజలకు షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఇమామ్ హుస్సేన్.హసన్.ల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ మొహర్రం పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తూ షర్బత్ పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం యువత, యువజన సంఘాల సభ్యులు, పెద్దలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గాజుల రియాజ్. ఎండీ. ఫారోక్. ఇస్మాయిల్. గౌస్. అజీజ్.. అన్సర్. యమకులను షర్బత్ పంపిణీ చేసిన నిర్వాహకులను స్థానికులు అభినందించారు.

# ఉద్యమకారుల హక్కుల కోసం భూపోరాటానికి సిద్ధం

## జులై 2న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన పిలుపు

**అందోలు, జూన్ 27 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా ఇంచార్జి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మాసన్నగారి బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో విశేష సేవలందించిన తొలి దశ, మలిదశ ఉద్యమకారులను బాలయ్య ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, హెల్త్ కార్డు అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించి ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఉద్యమకారులకు ప్రభుత్వం వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి, ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాలని ఆయన డిమాండ్



చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జులై 2న హైదరాబాద్‌లో తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత అధ్యక్షతన నిర్వహించనున్న భూపోరాటం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఉద్యమకారుడు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల కోసం గళం వినిపించాలని బాలయ్య పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఉద్యమకారులు ఎం.డి. ఖలీల్, నారాయణ గౌడ్, బండోళ్ల కిష్టయ్య, గడ్డమిడి రాములు, సాబోధి పర్వయ్య, గుండెగళ్ల నర్సింలు, బేగరి వెంకయ్య, గట్టుకింది ఆంజనేయులు, ఎర్రగొల్ల ఆంజనేయులు, నగేష్, రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసమే మట్టి తరలింపు

బీఆర్ఎస్ ఆరోపణలు నిరాధారం

-- కాంగ్రెస్ నాయకుల స్పష్టీకరణ

**అందోలు, జూన్ 27 (ప్రజాజ్యోతి):** అందోల్--జోగిపేట పట్టణ అభివృద్ధి పనుల కోసం అవసరమైన గ్రావెల్ మట్టిని ప్రభుత్వ అనుమతులతోనే తరలిస్తున్నామని, దీనిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు ఈ మేరకు వివరణ ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ, అందోల్--జోగిపేట పరిధిలోని సర్వే నంబర్ 1141లో ఉన్న మట్టిని అజ్జమర్రి--బండపోతుగల్ నుంచి జోగిపేట అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్మిస్తున్న రహదారి అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన గ్రావెల్ మట్టి కోసం మే 22న మైనింగ్ అధికారులకు దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఆర్డీవో, తహసీల్దార్ (ఎంఆర్వో) అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లగా, అభివృద్ధి పనులకు అవసరమని భావించి మౌఖికంగా



అనుమతి ఇచ్చారని వెల్లడించారు. ఈ మట్టిని ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాల కోసం గానీ, దళారుల ద్వారా గానీ తరలించడం లేదని, పూర్తిగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రహదారి నిర్మాణానికే వినియోగిస్తున్నామని స్పష్టం చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయ ఆరోపణలు చేయడం తగదని, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపై ఉందని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ హరికృష్ణ గౌడ్, ప్రస్తుత కౌన్సిలర్ తోట్ల రామకృష్ణ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కౌన్సిలర్లు జ్యోతి ప్రదీప్ గౌడ్, కల్పన హరికృష్ణ గౌడ్, మాధవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి

-- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి) జూన్ 27:** ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ఇంటింటి సర్వే బృందాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 28న జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,137 పోలియో బూత్‌లలో ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి తొలి రోజు మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 1,80,405 మంది 0--5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1,583 మంది ఏఎన్ఎంలు, 904 మంది ఆశా



కార్యకర్తలు, 1,505 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 625 మంది ఇతర వాలంటీర్లు, 6 మంది ప్రోగ్రామ్ అధికారులు పాల్గొంటున్నట్లు వివరించారు. వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాలు, పట్టణ బస్తీలు, కొత్త కాలనీలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ, మరోసారి వేయించడం ద్వారా చిన్నారులకు పూర్తి రక్షణ లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రు లందరూ తమ పిల్లలను సమీపంలోని పోలియో బూత్‌కు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

## బా చేపల్లిలో కారు దగ్ధం..
## కేసు నమోదు. ఎస్. ఐ రవి గౌడ్



**కల్హ ర్. 27.జూన్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుకు నిప్పు పెట్టిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బచేపల్లి గ్రామానికి చెందిన వెంకటాపురం అశోక్ (తండ్రి: రామయ్య) తన స్విఫ్ట్ (జక్సీ )కారును గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద పార్క్ చేసి ఉంచాడు. శుక్రవారం (26-06-2026) రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారుకు నిప్పు పెట్టినట్లు ఫిర్యాదు అందింది. దీంతో కారు అగ్నికి ఆహుతైంది.

బాధితుడి ఫిర్యాదు మేరకు కల్హేర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు విచారణ కొనసాగుతోందని కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

## 161 జాతీయ రహదారిపై
## మరో లారీ బోల్తా

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చినా, ఇటీవల ఇదే రహదారి పై వరుసగా జరుగుతున్న ప్రమాదాలు రోడ్డు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

స్థానికుల కథనం ప్రకారం, కన్సాన్‌పల్లి గేటు పరిసర ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారింది. గత కొద్ది నెలలుగా ఇదే ప్రాంతంలో చోటుచేసుకున్న పలు రోడ్డు ప్రమాదాల్లో పలువురు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై భారీ వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం, అతివేగం, ప్రమాదకర మలుపులు, తగిన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రాత్రివేళల్లో తగినంత వెలుతురు లేకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడం వల్ల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని వారు విమర్శిస్తున్నారు.

**భద్రతా చర్యలు ఎప్పుడు?**

ప్రమాదాలు జరిగిన తర్వాత మాత్రమే అధికారులు స్పందించడం కాకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కన్సాన్‌పల్లి గేటు వద్ద స్పీడ్ కంట్రోల్ చర్యలు, హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, క్రాష్ బ్యారియర్లు, మెరుగైన లైటింగ్ వంటి రోడ్డు భద్రతా ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

161 జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా లోపాలను స్పష్టంగా ఎత్తిచూపుతున్నాయి. మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే అధికారులు అప్రమత్తమై శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.